జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 29-8-2025 పేజీలు : 8



# విస్తారంగా వర్షం

- రాక పోకలకు ఆటంకం
- చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్‌లో ఒకరి గల్లంతు
- ఇళ్లలోకి చేరిన వరద నీరు
- నిండుకుండల్లా చెరువులు
- అత్యధికంగా వీణవంకలో 13.2 మి.మి.

కరీంనగర్, ఆగస్టు 28: జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కొత్తపల్లి మండలం చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్‌లో కరీంనగర్ కశ్మీర్‌గడ్డకు చెందిన షజీ ఉర్ రహ్మాన్ (21) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. కొత్తపల్లి పట్టణంలోని పలు ఇళ్లలోకి, బస్టాండ్ ప్రాంతంలోని పలు దుకాణాల్లోకి వరద నీరు చేరింది. తిమ్మాపూర్ మండలం పోరండ్లలో ఊర చెరువు నిండి మత్తడి దూకింది. దీంతో వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహించడంతో రాక పోకలకు ఇబ్బందులు తలెత్తాయి. మట్టిరోడ్డు దెబ్బతినడంతోపాటు, వరద నీరు పంట పొలాల్లోకి వెళ్లాయి. గొల్లపల్లిలో బొమ్మలకుంట చెరువు కట్ట తెగిపోయి పంట పొలాల్లోకి నీరు చేరింది. దీంతో యాభై ఎకరాల వరకు పంట చేలల్లో ఇసుక మేటలు వేశాయి. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, పారువెల్ల, గన్నేరువరం గ్రామాల్లోని చెరువు కల్వర్టుల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రానికి రాక పోకలు నిలిచిపోయాయి. జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిన్నది. మానకొండూర్ మండలంలో వివిధ గ్రామాల్లో చెరువులు కుంటలు నిండిపోయి మత్తడి దూకుతు న్నాయి. పలు గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. అన్నారంలో లో లెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో రాక పోకలకు ఇబ్బందులు తలెత్తాయి. వీణవంక వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడడంతో గ్రామాల్లో చెరువులు, కుంటల్లో భారీగా వరద నీరు చేరుతోంది. కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్, వరి పంట పొలాలు, గోపాల్‌పూర్‌లో పత్తి చేలలోకి నీరు చేరింది. రామడుగు మండలంలోని రైల్వే ట్రాక్‌పై నీరు ప్రవహించడంతో వెంకటగిరి వద్ద రైలును నిలిపి వేశారు. ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లె గ్రామ బ్రిడ్జిని ఆనుకుని వరద నీరు పారుతుంది. హుజూరాబాద్‌లో ఒక ఇళు పాక్షికంగా దెబ్బతిన్నది. గంగాధర మండలం బూర్గుపల్లి, గట్టుబూత్కూర్ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీళు వచ్చాయి. శంకరపట్నం మండలం అరకండ్ల వాగు ఉదృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గన్నేరువరం మండల కేంద్రం చుట్టు ఉన్న చెరువుల నుండి వరద నీరు ప్రవహించడంతో మండల కేంద్రానికి రాక పోకలు నిలిచిపోయాయి. పందివాగు ఉదృతంగా ప్రవహించడంతో ఆర్నకొండ, రాగంపేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తిమ్మాపూర్ మండలంలో బొమ్మలమ్మ కుంట చెరువు కట్ట తెగిపోయింది. దీనితో చెరువు కింద ఉన్న 50 ఎకరాల వరి పొలాలు నీటమునిగాయి. రామకృష్ణకాలనీకి వెళ్లే మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. జిల్లాలోని సగానికి పైగా చెరువులు నిండి మత్తడి దూకుతున్నాయి.



- భారీగా కురుస్తున్న వర్షానికి జిల్లా వ్యాప్తంగా మండలాల్లోని చెరువులు, కుంటలు నిండు కుండలా మారిపోతున్నాయి. కొత్తపల్లి పట్టణంలోని చెరువులోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరిపోగా మత్తడి దూకుతున్నది.

**నగరంలోనూ వరద తాకిడి**

నగరంలోని బోయవాడలో ఒక పాత ఇల్లు భారీగా కురుస్తున్న వర్షానికి కూలిపోయింది. మానేరు శ్మశాన వాటికలో వర్షపు నీరు చేరింది. నగరంలోని టీవీ టవర్, రాంనగర్, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్లు వర్షపు నీటితో జలమయంగా మారాయి. దీంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

# ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం

పర్యవేక్షణ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ఆది శ్రీనివాస్

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, అధికార యంత్రాంగపై ప్రశంసలు కురిపించిన నాయకులు



రాజన్న సిరిసిల్ల ఆగస్టు - 28 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడాడు వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మిగతా 7లో...



# ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి

గోదావరిఖని , ఆగస్టు 28(ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లోని ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. గురువారం హెలికాప్టర్ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టును చేరుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

మిగతా 2లో...

## ప్రమాదంలో బండలింగం పల్లి బ్రిడ్జి.

ఎల్లారెడ్డిపేట,ఆగస్టు: 28 ప్రజాజ్యోతి:

ఉధృతంగా ప్రవహిస్తున్న మానేరు వాగుతో కోతకు గురైన రోడ్డు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామ సమీపంలోని మానేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి ప్రమాదం లో పడిందని ప్రజలు ఆందోళనచెందుతున్నారు.మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జి సమీపంలోని రహదారి కోతకు గురయింది. దీంతో వరద ఉధృతి కి బ్రిడ్జి ఎలా ఉంటుంది అన్నది సందేహంగా మారింది.ఎగువ మానేరు ప్రాజెక్టు నుండి వరద నీరు భారీగా మానేరు వాగుకు చేరుకోవడంతో ఎగువమానేరుపరివాహకప్రాంతంలోనిగ్రామాలసమీపంలోమానేరువాగుఉధృతంగాప్రవహిస్తుంది.గంభీరావుపేట మండలంలోని గంభీరావుపేట లింగన్న పేట రహదారిలోని లో లెవెల్ రహదారి తెగిపోవడంతో ఆ మార్గంలో రవాణా సౌకర్యం లేకుండా పోయింది.రాకపోకలు బంద్ అయ్యాయి.ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర ముస్తాబాద్ మండలంలోని రామలక్ష్మణ పల్లి మధ్య మానేరు వాగు ఉధృతి ఆ మార్గంలో వాహనాల రాకపోకలను పోలీస్ రెవెన్యూ అధికారులు మూసి వేసి రక్షణ చర్యలు చేపట్టారు.మానేరు నది పై నిర్మించిన నారాయణపూర్ కొండాపూర్ మార్గంలో,వెంకటాపూర్ అవునూరు మార్గంలో సింగారం బండలింగంపల్లి మార్గంలో,సిరిసిల్ల తంగళ్ళ పల్లి మార్గంలో మానేరు నది పై నిర్మించిన ఎత్తయిన బ్రిడ్జిలను తాకుతూ వరద నీరు బారీగా ప్రవహిస్తుండటంతో జిల్లా పోలీస్ ,రెవిన్యూ అధికారులు అప్రమత్తం అయ్యారు.ప్రజలు జలాశయాల వద్దకు నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు.

## నూతన నియామకం

**కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం సంయుక్త కార్యదర్శిగా నరాల శ్రీకాంత్**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27, (ప్రజాజ్యోతి):బీసీ యువజన సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా నరాల శ్రీకాంత్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డా. అరుణ్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి సూచనతో జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కుల సాధనకై, సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి

గోదావరిఖని , ఆగస్టు 28(ప్రజా జ్యోతి):

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లోని ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు.గురువారం హెలికాప్టర్ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టును చేరుకున్నారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీఎం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను హెలిక్యాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు.నీటి ప్రవాహంపై ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడారు.తగిన సలహాలు సూచనలు అందజేశారు.సీఎం వెంట రాష్ట్ర ఇరిగేషన్,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,ఇరిగేషన్ సీ.ఈ. సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# వరదలో చిక్కుకున్న బాధితులు క్షేమం

**బాధితులతో మాట్లాడిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస**

**బాధితులను స్వయానా తన కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .**

**బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన విప్.**



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 28 ప్రజాజ్యోతి:

గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని క్షేమంగా తరలించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఏడుగురు, అక్కడే చిక్కుకుపోగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున సహాయక చర్యలను ముమ్మరం చేసి వారిని ఒడ్డుకు చేర్చారూ. ఒడ్డుకు చేరిన బాధితులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధితులను స్వయానా వారి కారులో ఎక్కించుకొని ఎల్లారెడ్డి పేటలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రివైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.వరదల్లో గల్లంతు అయ్యిన నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు.నాగయ్య కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు.

# నర్మాలలో ఎదురు పడ్డ కేటీఆర్, బండి సంజయ్

**ఒకరినొకరు ఆత్మీయ పలకరింపుతో అభివాదం**



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 28 ప్రజా జ్యోతి:

వారిద్దరూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలు.చాలా రోజుల తర్వాత ఒకరికొకరు ఎదురు ఎదురుగా తారస పడ్డారు.ఇద్దరు ఆత్మీయంగా పలకరించుకొని అభివాదాలు చేసుకున్న దృశ్యం గంభీరావుపేట మండలం నర్మాలలో ఆవిష్కృతం అయింది.ఒకరు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మరొకరు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.వారిద్దరిలో ఒకరు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,మరొకరు సిరిసిల్ల శాసన సభ్యులు.వారిద్దరి నియోజక వర్గం పరిధిలోని గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నర్మాల గ్రామానికి చెందిన 6 గురు పశువుల కాపరులు మానేరు వాగు అవతల పశువులను మేపడానికి వెళ్ళి వాగు అవతల వరద ఉధృతికి చిక్కుకు పోయారు.వారిలో పంపుకా డి నాగయ్య అనే వ్యక్తి వాగు దాటే ప్రయత్నం చేసి వరద లో గల్లంతు అయ్యాడు.మిగతా 5 వరదల కు వాగు అవతల 24 గంటల పాటు చిక్కుకు పోవడంతో వారిని రక్షించుటకు ఎవరికి వారు ప్రయత్నాలు చేశారు.చివరికి ఆర్మీ హెలికాప్టర్ ద్వారా వారిని రక్షించారు . వారిని, వారి కుటుంబాలను ,గల్లంతు అయిన నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించుటకు ఇరువురు నేతలు ఒకే సమయంలో రావడంతో ఒకరికొకరు తారస పడ్డారు.ఇరువురు నేతలు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని అభివాదం చేసుకున్నారు.ఈ దృశ్యం అక్కడి ప్రజలకు, బి ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కనువిందు చేసి ఆనందాన్ని కలిగించింది.

# మంథనిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మున్సిపల్ పనులు, పారిశుధ్యం పై పర్యవేక్షణ**



రామగిరి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :



మంథని మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మంథని మండలంలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డంపింగ్‌యార్డ్ పనులు, పుష్కర ఘాట్, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అడవి సోమనపల్లి గ్రామంలో మంజూరైన 223 ఇందిరమ్మ ఇండ్లలో 193 బేస్‌మెంట్, 90 గోడల దశ, 60 స్లాబ్ దశలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. చివరి దశలో ఉన్న 50 ఇళ్ల పనులను తక్షణం పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. అక్రమ యూరియా రవాణా పూర్తిగా అరికట్టాలని, చెక్‌పోస్ట్ వద్ద 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంథని మున్సిపాలిటీ ఏక్లాస్‌పూర్ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డ్‌లో సేగ్రిగేషన్ షెడ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిలో వరదలు పెరుగుతున్న దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ భవనం, ఇతర అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆస్తి పన్ను వసూళ్లను మెరుగుపరచాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అనుమతులు లేని నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ శశికళ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 80 శాతం విద్యార్థుల హాజరు తప్పనిసరి

**ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల తనిఖీలు పెంచాలి**

**ముఖ గుర్తింపు హాజరును సెలవులతో అనుసంధానించాలి**

**విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల లో విద్యార్థుల హాజరు శాతం 80 శాతం దాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాళ్ల తో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ కాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యాశాఖ పై సమీక్షించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా విద్యార్థులు, ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరును సమీక్షించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు 80% దాటాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షం వంటి కారణాలవల్ల కాస్త ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పాఠశాలకు అనుమతించాలని సూచించారు. ఏ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు ఎక్కువగా ఉంటే అక్కడ విద్యార్థుల హాజరు కూడా ఎక్కువ శాతం ఉంటుందని అన్నారు. అందువల్ల ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరి అని అన్నారు. వారి సెలవులను ఎఫ్ ఆర్ ఎస్ ఆప్ తో లింక్ చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరును రివ్యూ చేయాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రాథమిక పాఠశాలలను తరచుగా తనిఖీ చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను




విధిగా సందర్శించాలని ఆదేశించారు. 70 శాతానికి తక్కువ కాకుండా క్షేత్రస్థాయి సందర్శనలు ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు గణిత సామర్థ్యాల స్థాయిని పెంచాలని అన్నారు. మోడల్స్ స్కూల్లో ప్రగతిని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్ ను నియమించాలని డిఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జి సి డి ఓ కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా అధికారులంతా అలర్టుగా ఉండాలి

**-పజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి**

**-ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల, ఆగస్టు28,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ధర్మాపురి గోదావరి నది తీరాన్ని పర్యటించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ కలిసి ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం బ్రిడ్జి, నేరెళ్ల లో లెవెల్ వంతెన, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, అలాగే రాయికల్ మండలంలోని రామోజీపేట, మైతాపూర్, ఇటిక్యాల లో లెవెల్ వంతెనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితిని సమీక్షించిన అడిషనల్ కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ లోయర్ మానేరు జలాశయాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. డ్యాములోకి వస్తున్న వరద ప్రవాహం వివరాలు తెలుసుకున్నారు. ఇన్ ఫ్లో 55 వేల క్యూసెక్కులు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని కుంటలు, చెరువుల పరిస్థితిని సమీక్షించాలని, ప్రమాద అవకాశాలను గుర్తించి అప్రమత్తం కావాలని అన్నారు. అనంతరం మానకొండూరు చెరువును పరిశీలించారు. **ఎల్ ఎం డి వివరాలు** :దిగువ మానేరు జలాశయంలోకి 55 వేల 829 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. డ్యామ్ కెపాసిటీ 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.652 టీఎంసీల నిల్వ ఉంది.



920 అడుగులకు గాను నీటిమట్టం 909.10కి చేరింది. వివిధ అవసరాల కోసం 269 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## పోలింగ్ స్టేషన్ ఓటర్ జాబితా ప్రకటించిన అధికారులు



**సుల్తానాబాద్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్, ఓటర్ జాబితాను ప్రకటిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్య దర్శనరావు తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలతోపాటు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాబితాను ప్రకటించామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా పోలింగ్ స్టేషన్ ల జాబితా ముసాయిదా ఫోటో ఓటరు జాబితా ప్రకటించామని ఈ ముసాయిదా జాబితాలపై మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో ఈనెల 30 న ఉదయము 11: 30 మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు కానీ సూచనలు సలహాలు ఉంటే ఆగస్టు 31 లోగా అందించాలని అభ్యంతరాలను పరిష్కరించి ఫైనల్ పోలింగ్ స్టేషన్ లో జాబితా తో పాటు ఫైనల్ ఓటర్ లిస్టు తేదీ 02. సెప్టెంబర్ న ప్రచురిస్తామన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**కోరుట్ల ఆగస్ట్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి:**



రాబోవు వారం రోజులు మన జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల ప్రభావం దృష్ట్యా యెల్లో అలెర్ట్ ప్రకటించడం జరిగింది ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఏకీన్పూర్, కాలవగడ్డ ,మరియు టీచర్స్ క్లబ్, కాలనీ తదితర వార్డులలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు మరియు ఈ వారం రోజులు అటువంటి ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని మరియు రిపేరు చేసుకొన్న తరువాతనే మళ్ళీ ఆ ఇళ్లలోకి వెళ్లాలని సూచించారు. ఈ రోజు సాయంత్రం కమీషనర్ ప్రత్యక్షంగా శితిలావస్థలో వున్నా ఇళ్లకు వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరగా, కొందరు సురక్షిత ప్రాంతాలలో వెళ్ళగా, మరికొందరిని తాత్కాలిక షెల్టర్ లో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తీవ్ర వర్ష ప్రభావం ఉందన్న పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి ప్రాణ మరియు ఆస్తి నష్టము జరగకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితిలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9100039255 కి సంప్రదించాలని కోరారు.

## వంతెనకు ఇరువైపులా భారీ కేడ్ల ఏర్పాటు

**కొనరావుపేట: ఆగస్టు.28(ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కొనరావుపేట మండలంలోని నిమ్మ పెల్లి నుండి వట్టిమల్ల వెంకటరావుపేట నుండి బాబుసాయిపేట వెళ్లే రహదారిలోనీ మూలవాగు వంతెన పైనుండి నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా ఎవరు నీటి ప్రవాహం దాటకుండా వాగుకు ఇరువైపులా కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేడ్లను ను ఏర్పాటు చేశారు నీటి ప్రవాహం తగ్గింతవరకు ఎవరు కూడా రోడ్డు దాటే సాహసం చేయొద్దని వాహనదారులు ప్రత్యామ్నయదారులు చూసుకోవాలని అలాగే చెరువులలో చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు ఏవైనా ప్రమాద సంఘటనలు ఎదురైనప్పుడు డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి కోరారు.



## "సనాతన ధర్మంమతాల సమన్వయం, గ్లోబలైజేషన్ ప్రభావం, యువతలో ఆత్మజాగృతి"



**గొల్లపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:**సనాతన ధర్మం అనేది శాశ్వత సత్యానికి ప్రతీక. ఇది కేవలం ఒక మతపరమైన ఆచారాల సమాహారం కాదుబీ సమస్త జీవరాశులను సమానంగా చూడమని ఉపదేశించే విశ్వమానవతా దృక్పథం. వేదాలు, ఉపనిషత్తులు, గీత, పురాణాలు %-% ఇవన్నీ సనాతన ధర్మానికి పునాది కాగా "వసుధైవ కుటుంబకం" అనే వేదవాక్యం ప్రపంచమంతా ఒకటే అన్న సత్యాన్ని తెలియజేస్తుంది. ఈ ధర్మం నైతికత, ఆధ్యాత్మికత, సహజీవనం, ప్రకృతితో సమన్వయం, సమాజ సంక్షేమం వంటి విశ్వమానవతా విలువలను ముందుకు తెస్తుంది.ప్రతీ మతానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇస్లాం మతం అల్లాహ్ భక్తి, సమానత్వం, క్రమశిక్షణను ప్రతిపాదిస్తే, క్రైస్తవ మతం ప్రేమ, క్షమ, సేవను ప్రధానంగా చూపిస్తుంది. బౌద్ధం అహింస, కరుణ, మధ్యమార్గాన్ని బోధిస్తుంది. సిక్కు మతం శ్రమ, సమానత్వం, సేవను ప్రాధాన్యంగా ఉంచుతుంది. వీటిలో భేదాలను వెతకడం సనాతన ధర్మం పద్ధతి కాదు. "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అనే వేదవాక్యం సనాతన ధర్మం యొక్క సహనశీలత, సమన్వయాన్ని ప్రతిబింబిస్తుంది. సత్యం ఒక్కటే, మార్గాలు అనేకం అన్న విశ్వదృక్పథమే దీనికి విశిష్టత.ఇప్పుడు ప్రపంచం గ్లోబలైజేషన్ ప్రభావంతో వేగంగా మారుతోంది. సమాచార విప్లవం, సాంకేతిక ప్రగతి, సోషల్ మీడియా ప్రభావం యువత ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తున్నాయి. ఒక వైపు మతాల మధ్య అవగాహన పెరిగినా, మరో వైపు సంస్కృతిక వేర్లు బలహీనపడే ప్రమాదం ఉంది. విలాసవంతమైన జీవనశైలి, వినియోగ దాహం, అంధ పాశ్చాత్యానుకరణ యువతను దారి తప్పించే పరిస్థితి కనిపిస్తోంది.అయితే గ్లోబలైజేషన్‌లోని సానుకూలతను సనాతన ధర్మపు వెలుగులో నిలబెడితే యువతకు సరైన మార్గం చూపవచ్చు. యువతలో ఉన్న ఆవిష్కరణ శక్తి, జ్ఞానదాహం, విశ్వదృక్పథం సమాజానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి కూడా ఉపయోగకరంగా మారుతుంది. సనాతన ధర్మం ఇచ్చిన మూలసూత్రం సమతుల్యత. జ్ఞానం ఉంటే వినయం, శక్తి ఉంటే దయ, సంపద ఉంటే దానం, పదవి ఉంటే న్యాయం %-% ఈ విలువలు యువతలో నాటాలి.ప్రపంచీకరణ తెచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూనే భారతీయ విలువలను మరువకుండా కాపాడుకోవడం నేటి తరానికి అవసరమైన కర్తవ్యం. "లోకః సమస్తః సుఖినో భవంతు" అనే సనాతన ధర్మపు సూత్రం గ్లోబలైజేషన్ కాలానికి కూడా దారిదీపం.కాబట్టి నేటి అవసరం స్పష్టంగా ఉంది %-% సనాతన ధర్మాన్ని పునాదిగా చేసుకుని అన్ని మతాల సారూప్యతను అర్థం చేసుకోవాలి. గ్లోబలైజేషన్ తెచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలి. యువతలోని "ఇగ్నైటెడ్ మైండ్స్" సృజనాత్మక దిశగా పయనిస్తే భారతదేశం మతసామరస్యానికి, నైతికతకు, జ్ఞానశక్తికి, ప్రపంచనాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. చివరగా అన్ని పండుగలు, ఉత్సవాలు, సామూహిక కార్యక్రమాలు ఎటువంటి మతాన్ని దెబ్బతీయకుండా, పరస్పర గౌరవంతో జరగాలి. స్థానిక పోలీస్ శాఖ సహకారంతో, భారత రాజ్యాంగం పరిధిలో, భారతీయ న్యాయవ్యవస్థలో అమలులోకి వచ్చిన భరతీయ న్యాయ సన్హిత (%దీబీూ%) చట్టాల ఆధీనంలో శాంతియుతంగా జరపడం ప్రతి పౌరుడి కర్తవ్యం.%-% అనంతుల భూమయ్య, సామాజిక కార్యకర్త

## పెగడపల్లి గ్రామవాసి నక్కల స్వామికి ఉత్తమ లైబ్రరీ అవార్డు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల స్వామి కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో లైబ్రరీ ఎన్ గా విధులు నిర్వహిస్తున్నారు. తమ విధుల్లో ఉత్తమ సేవలు అందించడంతో ఈయనను గుర్తించి మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డును అందించారు స్వామి అవార్డు అందించిన అసోసియేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అవార్డు ఇవ్వడంతో ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.



## గొల్లపల్లిలో వినాయక నవరాత్రులు భక్తి, భారతీయ సంస్కృతి పునరుద్ధానం

**గొల్లపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:** గొల్లపల్లి పట్టణంలో ఆగస్టు 27, మంగళవారం రోజున వినాయక చవితి ఉత్సవం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ పండుగ స్థానిక ప్రజల ఆధ్యాత్మికతను మాత్రమే కాకుండా, సమాజ ఏకతను ప్రతిబింబించే వేదికగా నిలిచింది ఈ వేడుకలను ఆర్య వైశ్య అధ్యక్షుడు అనంతుల భూమయ్య నేతృత్వంలో నిర్వహించారు ఈ ఉత్సవం, సనాతన ధర్మ పరంపరను మరొకసారి జ్ఞాపకం చేసే గొప్ప ఆధ్యాత్మిక సమ్మేళనంగా మారింది ప్రతీ ఆర్య వైశ్య కుటుంబం నుండి కనీసం ఇద్దరు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని తీసుకున్న తీర్మానం ప్రకారం ఈ వేడుకను ప్రత్యేకతతో నిలబెట్టింది. ఈ విధానం వల్ల పట్టణంలోని ప్రతి కుటుంబం పండుగలో భాగస్వామ్యమవుతూ, గణపయ్య భక్తి స్ఫూర్తిని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. గణపయ్య విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి హారతులు, భజనలు, వేదపారాయణం వరకు ప్రతి కార్యక్రమం సమాజ సభ్యుల ఉత్సాహభరిత సహకారంతో విజయవంతంగా సాగింది.ఈ ఉత్సవంలలో రోజంతా భక్తి కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించారు ఉదయం విఘ్నేశ్వరుని ప్రతిష్ఠాపన అనంతరం, వేదమంత్రాల నినాదాలతో పూజలు నిర్వహించారు సాయంత్రం సమయంలో భజన బృందాల గానం, చిన్నారుల నృత్య నాటికలు, మహిళల భక్తి గీతాలు వాతావరణాన్ని పవిత్రంగా తీర్చిదిద్దాయి. యువత ఉత్సాహంగా శ్లోకపఠనం, వేదపఠనం పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. తదుపరి అన్నప్రసాద వద్దన ఈ పండుగలో మరో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. ప్రతి కుటుంబం తాను వంతుగా వంటచేసి ప్రసాదాన్ని సిద్ధం చేయడం, సమాజం అంతా కలసి పంచుకోవడం ద్వారా భక్తి మాత్రమే కాకుండా ఐక్యత, స్నేహబంధాలను బలపరిచే అందమైన సంప్రదాయం కొనసాగింది. పెద్దలు, చిన్నలు, మహిళలు అందరూ కలసి సమైక్యంగా వంట చేసి వడ్డించడంతో గొల్లపల్లి ప్రజలు నిజమైన గణపయ్య కరుణను అనుభవించారు. మహిళల సహకారం ప్రత్యేకంగా ప్రశంసనీయమైంది. గృహిణులు ప్రతిరోజు పూజా స్థలాన్ని అలంకరించడం, ప్రసాదం సిద్ధం చేయడం, పూజా ఏర్పాట్లలో సహకరించడం ద్వారా తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించారు. వారు పేర్కొన్నట్లుగా "తరతరాలకు సనాతన సంప్రదాయాలను అందించడం మహిళల ప్రధాన బాధ్యత. ఈ ఉత్సవం ఆ లక్ష్యాన్ని సాధించే వేదికగా మారింది."పండుగ రోజు చివరి భాగంగా నిర్వహించిన గణపయ్య శోభాయాత్ర పట్టణాన్ని భక్తిరసంతో ముంచెత్తింది. డప్పులు, మేళాలు, భజన బృందాల గానం, యువత భక్తి నృత్యాలతో ఊరంతా గణపయ్య నామస్మరణతో మార్మోగింది. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి గణపయ్యకు స్వాగతం పలికిన దృశ్యం విశేషంగా ఆకట్టుకుంది.ఈ వినాయక చవితి ఉత్సవం గొల్లపల్లిలో కేవలం పండుగ కాకుండా, ఆర్య వైశ్య సమాజం ఏకతను ప్రతిబింబించే పవిత్ర వేదికగా నిలిచింది. సనాతన ధర్మ విలువలను పునరుద్ధరించడం, యువతలో ధార్మిక చైతన్యం పెంచడం, కుటుంబాల మధ్య బంధాలను బలపరచడం ఈ ఉత్సవం సాధించిన ప్రధాన విజయాలు.గొల్లపల్లి పట్టణం ఈసారి జరిగిన వినాయక చవితి ఉత్సవం ద్వారా ఒక ఆధ్యాత్మిక కేంద్రంలా రూపుదిద్దుకుంది.

ఆర్య వైశ్యుల ఏకతా శక్తి, భక్తి వైభవం, సనాతన ధర్మ పట్ల కట్టుబాటు ఇవన్నీ కలసి ఈ పండుగను చరిత్రాత్మకంగా నిలబెట్టాయి.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాల్గొండ గోదావరి నదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**మల్లాపూర్ ఆగస్టు 28,ప్రజాజ్యోతి:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతంటూ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నదిలోకి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ ఆర్ ఎస్ పి. నుండి 39 గేట్ల ద్వారా నీటిని గోదావరి నదిలోకి వదిలారని తెలిపారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని గోదావరి నది ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నది భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతంటూ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి నదిలోకి చేపల వేటకు వెళ్లరాదు పశువుల కాపరులు రైతులు గోదావరి నది తీర ప్రాంతాలలో చుట్టుపక్కల దూరముగా ఉండేలా చూడాలని, నీటి ప్రవాహం ఎక్కువ వున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టు గేట్లు ద్వారా నుండి గోదావరిలోకి వదలడం ద్వారా నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు.ప్రజలు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు,పోలీసులు అధికారులు అందుబాటులో ఉంటారని,అధికారులకు కూడా నది తీర ప్రాంత ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్,నీటిపారుదల శాఖ అధికారులు సిఐఎస్ఐ సంబంధిత,ఎమ్మార్వో రమేష్ గౌడ్,ఎంపిడివో శశికుమార్, ఎంపీవో జగదీష్,ఆర్ఐ రాజేష్ అధికారులు, నాయకులు జలపతి రెడ్డి,ఆనంద్ గౌడ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ మనిషి మిత్రమా? లేక మనుగడను మింగేస్తున్న మృగమా?

# ఈరోజుల్లో సెల్ పోన్ అనేది శరీరంలో ఒక భాగం అయినది

### నేటి కాలంలో మమతానురాగలు మాయంఆయి మాయదారి సెల్ పోన్ రోగం అంటుకుంది

### ఈ రోజుల్లో చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు సెల్ పోన్ ఒక వ్యసనం అయి కూర్చుంది





**జగిత్యాల, ఆగస్ట్28, ప్రజా జ్యోతిః** మనిషి జీవన ప్రయాణంలో ప్రతి దశలోనూ కొత్త కొత్త సాంకేతిక పరికరాలు ప్రవేశించి సమాజాన్ని కొత్త దిశల్లో నడిపించాయి. విద్యుత్ దీపం,రేడియెూ,టెలివిజన్,టెలిఫోన్, ఇంటర్నెట్ ఇవన్నీ మనిషిజీవితాన్ని సులభతరం చేయడంలో అనేక మార్గాల్లో తోడ్పడ్డాయి. ఆ శ్రేణిలో మొబైల్ ఫోన్ ఒక అద్భుతమైన విప్లవాత్మక పరికరంగా నిలిచింది ఈ రోజుల్లో అది ఒక విలాస వస్తువు కాకుండా, ప్రతి వ్యక్తి శరీరంలో భాగంలా కలిసిపోయింది సెల్ పోన్ వచ్చాక గడియారం పెట్టుకోవడం మరచి పోయారు గోడ గడియారాలు మూలకు పెట్టేశారు అలారం కొరకు ఉపయోగించే గడియారాలు పక్కన పెట్టారు అలాగే వెనుకటి కాలంలో ఎక్కువగా వినియెగించే రేడియోలు టేలివిజన్లు సెల్ పోన్ మూలంగా మూలన పడిపోయాయి చూస్తూ ఉంటే ఈ రోజుల్లో పిల్లలు అన్నం తినాలన్న సెల్ పోన్ ఇచ్చి తిని పిచ్చె పరిస్థితి తల్లిదండ్రులకు వచ్చింది పిల్లలు సెల్ పోన్ ఇస్తేనే తింటాం అనే స్థాయికి కూడా వచ్చింది నేటి కాలంలో పరిస్థితి చూస్తూ వుంటే సెల్ పోన్ వచ్చాక అలారం నుంచి ఆర్థిక లావాదేవీలు, చదువు నుంచి వినోదం వరకు ప్రతి పని ఒక చిన్న పరికరంలోక్షణాల్లో సాధ్యమవుతోంది అయినా ఈ చిన్న పరికరం వెనుక దాగిఉన్నమహాసమస్యలను మనం గమనించకపోతే మనిషి మనుగడను మింగివేసేమృగముగా మారే ప్రమాదం ఉంది.మన సమాజంలో మమతా అనురాగాలుమాయమైపోయాయి. పురిటి వేడుకలు పరిణయ శుభకార్యాలు మరణ సంస్కారాలు కూడా వాట్సాప్ స్టేటస్ ఫేస్బుక్ లైవ్‌లతో నిండి పోతున్నాయి. పక్కవారితో పలకరింపుల కరువు ఏర్పడగా వర్చువల్ ప్రపంచం నిజ జీవితాన్ని భర్తీ చేస్తోంది. ఇంట్లో పిల్లల కేరింతలు తగ్గి ఆటపాటలు మాయం అయ్యాయి క్రీడలు, శారీరక శ్రమల బదులు డిజిటల్ గేమ్స్, రీల్స్, టిక్‌టాక్ లాంటి వినోదాలేఆధిపత్యంచెలాయిస్తున్నాయి యవ్వనం మద్యం మత్తులోనో లేక ఫోన్ మత్తులోనో తేలియాడుతుంటే, మధ్య వయస్కులు సంతానం కోసం చెమటోడ్చి సంపాదించినది కూడాఫోన్లబానిసత్వంలోకొట్టుకుపోతోంది వృద్ధులు బడికి వెళ్లే బుధతలకు బొమ్మల్లా మారిన ఫోన్ల కంటికి పీడకలలయ్యాయి.**మొబైల్ వల్ల కలిగే నష్టాలుః**సెల్‌ఫోన్ల స్క్రీన్‌ల నుండి వచ్చే కాంతి కళ్ళను పొడిబార్చి చూపును మందగిస్తోంది నిద్రలేమి తలనొప్పి చెవులకు వినికిడి లోపం వంటి సమస్యలుసాధారణమైపోయాయి. ఎప్పుడూ ఫోన్లలోనే మునిగిపోవడం వలన డిజిటల్ వ్యసనం ఏర్పడుతుంది. ఒక రోజైనా ఫోన్ లేకుండా ఉంటే అసహనం, ఆందోళన, కోపం, ఒంటరితనం కలుగుతున్నాయి. ఇంటికి చుట్టాలు వచ్చినా, అన్నదమ్ములు కలిసినా, ముఖాముఖి సంభాషణలు తగ్గి, ప్రతి ఒక్కరూ తమ తమ ఫోన్‌లోనే గడిపేస్తున్నారు. గృహిణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు ఫోన్‌లో వినోదం, సోషల్ మీడియా పైనే ఎక్కువ సమయం గడపడంతో చదువు పనిపైఏకాగ్రతతగ్గిపోతోంది.సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం దొంగిలించబడే ప్రమాదం ఉంది. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలు, ఖాతాల్లో డబ్బు దొంగిలింపులు జరుగుతున్నాయి. మానసిక సమస్యలు కూడా పెరుగుతున్నాయి. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళనతో పాటు “నేను పనికిరానివాడిని” అనే భావం ఆత్మహత్యా ఆలోచనలకు దారితీస్తోంది. శారీరకంగా కళ్ళ మంటలు, మెడ నొప్పి, వెన్నునొప్పి, వేళ్ల నొప్పి వంటి సమస్యలు వస్తున్నాయి. శారీరక శ్రమ తగ్గడం వల్ల ఊబకాయం, డయాబెటిస్ లాంటి వ్యాధులు పెరుగుతున్నాయి.**మొబైల్ వల్ల కలిగే లాభాలుః**ఇది ఒక వైపు శాపమైతే, మరో వైపు వరమూ. మొబైల్ వలన కమ్యూనికేషన్ సులభమైంది. ఎక్కడ ఉన్నా మన స్నేహితులు, కుటుంబ సభ్యులు, వ్యాపార భాగస్వాములతో క్షణాల్లో మాట్లాడవచ్చు వార్తలు,సమాచారం,విద్యాసంబంధితవిషయాలుక్షణాల్లోతెలుసుకోవచ్చు పాటలు వినడం, సినిమాలు చూడడం, గేమ్స్ ఆడడం లాంటి వినోదం అందుబాటులో ఉంటుంది. విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు, వర్చువల్ లెక్చర్లు, బోధన సౌకర్యాలు లభిస్తున్నాయి. డిజిటల్ పేమెంట్స్ వలన ఆర్థిక లావాదేవీలు సులభతరంఅయ్యాయి.సమతుల్యవినియోగమేపరిష్కారంమొబైల్ ను పూర్తిగా మానేయడం సాధ్యం కాదు. కానీ దీన్ని నియంత్రణతో వాడటం మాత్రమే సరైన మార్గం. చదువులకు, పనులకు, అవసరమైన విషయాలకు మాత్రమే వాడాలి. అవసరం లేని సోషల్ మీడియా, ఆటలు, రీల్స్ పైన సమయం వృథా చేయకూడదు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలి. ఉపాధ్యాయులు విద్యార్థులకు మొబైల్ సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించాలి ఏ సమస్యలు వచ్చినా మానసిక వైద్యులను లేదా కౌన్సిలర్లను సంప్రదించాలి చివరగా చెప్పదల్చింది ఏమిటి అంటేఏ వస్తువు అవసరానికి మించి వాడితే అది లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. మొబైల్ మనిషి మిత్రం కూడా, మృగం కూడా అవుతుంది. దాన్ని ఎలా వాడుతామనేదే దాని రూపం నిర్ణయిస్తుంది. సమాజం మొత్తం ఆరోగ్యకరమైన దిశగా సాగాలంటే, ప్రతి వ్యక్తి మొబైల్‌ను ఒక సాధనంగా చూడాలి గానీ, బానిసత్వానికిలోనుకావద్దు ఇకనైన సెల్ పోన్ కు దూరం ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## జగిత్యాల పట్టణంలో గణేష్ విగ్రహాల ఆఘమననం ఉత్సవాల మధ్య వినాయకుళ్ళ్యకోలు




**జగిత్యాల,ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందడి మండపాలకు అనాదోస్తావల్తో వెళ్లిన గణనాధులు.వినాయక చవితి సందర్భంగా పట్టణంలో బ్యాండ్ మేళాలు, విద్యుత్ దీప కాంతులు, యువకుల నృత్యాల మధ్య పూజలందుకోవడానికి గణేష మండపాలకు వెళ్లిన భారీ గణనాధులు పట్టణం లోని వివిధ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ నవరాత్రులు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలి పట్టణ ప్రజలు ఒక కుటుంబ సభ్యులలా వుంటూ సంతోషంగా ఉండాలని ప్రశాంతం వాతావరణం లో జరుపుకోవాలని అడపడచులు,యూవకులు తెలిపారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 28,ప్రజాజ్యోతిః**జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లో గల శ్రీ సత్యసాయి బాబామందిరంలోసత్యసాయిబాబా భగవానుని దివ్య అనుగ్రహ ఆశీస్సులతో బుదవారం రోజున వినాయక చవితి సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి , జగిత్యాల ఆధ్వర్యంలో “మట్టి వినాయక విగ్రహాల పంపిణీ” చేశారు గత కొన్ని సంవత్సరాల నుండి మట్టి విగ్రహాల ప్రాధాన్యత మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం ఇట్టి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాము అని సత్య సాయి కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ,వంగలలక్ష్మీనారాయణ ,అమిరిశెట్టి ప్రభు, కాసం సాయికిరణ్ , సామ సునీల్ ,కటకం మల్లేశం, మామిడాల చంద్రయ్య, చౌడారపు గోపికిషన్ పాల్గొన్నారు. అలాగే వార్డ్ మాజీ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఓటర్,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన

### ఎంపీడీఓ స్వరూప




**కొడిమ్యాల,ఆగస్ట్ 28,(ప్రజాజ్యోతి):**మండలంలో ఓటరు ముసాయిదా జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ స్వరూప,వివిధ గ్రామ పంచాయతీల్లో సెక్రటరీలు ప్రదర్శించారు.ఈ నెల 30వ తేదీ లోపు అభ్యంతరాలు స్వీకరణ,అదే రోజు ఉదయం 11గంటలకు వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.సీనియర్ అసిస్టెంట్ సురేష్,సిబ్బంది శివ,మధు,పర్శారాం తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీర్వాదంతో గొల్లపల్లి శ్రీరామాలయంలో ఏకతా కాంతి వెలుగులు


**గొల్లపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతిః** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీ రామాలయంలో మంగళవారంరోజున 2025 ఆగస్టు 27,మంగళవారం రోజున వినాయక చవితి మహెూత్సవం భక్తి శ్రద్ధలతో, సామూహిక ఏకతా వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు గొల్లపెల్లి గ్రామ ప్రజలందరూ కుల, వర్గ భేదాలు మరిచి, సనాతన ధర్మ పరిరక్షణ అనే ఒకే లక్ష్యంతో ఏకమై, వినాయకుని ఆరాధనలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి కనీసం ఇద్దరు సభ్యులు ఈ వేడుకల్లో భాగమవ్వడం ద్వారా ఉత్సవం ఒక సామూహిక భక్తి వైభవానికి ప్రతీకగా నిలిచింది.సనాతన ధర్మంలో వినాయకుడు విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, శ్రేయస్సు, జ్ఞానం, విజయానికి సంకేతంగా పూజింపబడతాడు.రామాలయంలో నిర్వహించిన ఈ మహెూత్సవం ఆ ధర్మపరమైన విశ్వాసాన్ని నూతన తరం మనసుల్లో బలంగా నాటడమే కాకుండా, సాంప్రదాయ ఆచారాలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఉదయంమంత్రోచ్ఛారణలతో ప్రతిష్ఠ నిర్వహించగా, అనంతరం సాంప్రదాయ వాద్యాల నాదం మధ్య శోభాయాత్రను గ్రామమంతా తిరిపి భక్తులు కీర్తనలు పాడి ఆధ్యాత్మిక స్ఫూర్తి నింపారు.ఈ ఉత్సవం ద్వారా గొల్లపల్లి ప్రజలు ఒక గొప్ప సందేశాన్ని పంచారు. సనాతన ధర్మం కేవలం ఆచారాల సమాహారం కాకుండా, అది ఏకతా, శ్రేయస్సు, సామాజిక స్ఫూర్తి అనే విలువలను కాపాడే జీవన విధానం అని నిరూపించారు. యువతలో పెరుగుతున్న పాశ్చాత్య ప్రభావం, వ్యసనాలు, నిర్లిప్తత వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సామూహిక పండుగలు వారిని తమ మూలాలకు, తమ ధర్మానికి మరలించే మార్గదర్శక దీపంలా నిలుస్తున్నాయి.గొల్లపల్లి రామాలయంలో ఇలాంటి ఉత్సవాలతో గ్రామ సమైక్యతను, ధర్మ పరిరక్షణను కొనసాగించే ఆధ్యాత్మిక వేదికగా నిలుస్తోంది. వినాయక చవితి మహెూత్సవం ద్వారా ప్రజల్లో మరింత ఐక్యత, విశ్వాసం, ధర్మభావం పెరుగుతూనే ఉన్నాయనటంలో ఎటువంటి సందేహం లేదు.

## ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ



**జగిత్యాల,ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రభుత్వం అనుబంధంగా రాగి జావ పంపిణీ కి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి.2015 లో 50 మంది పిల్లలతో జగిత్యాలలో నాగేంద్ర నగర్ కాలనీ స్కూల్ రాంబజార్ స్కూల్ ల లో ప్రారంభమై గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల పాఠశాలలో 16 లక్షల 20 వేల మందికి విస్తరణ.ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద మధ్యతరగతి పిల్లల కు పోషకాహారం తో లబ్ది చేకూరుతుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి అడ్లూరి లక్ష్మన్ ని, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని ఇతర మంత్రుల తో సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ తరపున మాట్లాడి త్వరిత గతిని ప్రభుత్వం తో ఒప్పందం కావడానికి ఎంతో కృషి చేసిన సంజయ్ కుమార్ ను వారి నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన శ్రీ సత్య సాయిఅన్నపూర్ణ ట్రస్ట్ తెలంగాణ భాద్యులు ఊటూరి శ్రీకాంత్, శ్రీ తాటిపర్తి దశరథ్ రెడ్డి,పోచంపల్లి కొమరయ్య జిల్లా ఉపాధ్యాయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన గల్ఫ్ సేవ సమితి



**జగిత్యాల, ఆగస్టు 28,ప్రజాజ్యోతి :**
జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవ సమితి ఆధ్వర్యంలో టేకుమట్ల రాజేష్ హార్ట్ ఎటాక్ రావడంతో 10,000/- రూపాయలు చెక్కును సభ్యులు జమ చేసిన 16,000 మొత్తము 26,000/- టేకుమట్ల రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేసిన జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవ సమితి. అలాగే గల్ఫ్ సేవ సమితి సభ్యుడు చొప్పరి గణేష్ మరణించడంతో వారి కుటుంబానికి 30,000 అందించారు.ఎన్నం మల్లారెడ్డి కీ హార్ట్ రావడంతో 10,000/- రూపాయలు చెక్కును సభ్యులు జమ చేసిన 13,000 మొత్తము 23,000/- ఎన్నం మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ గల్ఫ్ సేవాసమితి వారు చేస్తున్న సేవలకు గాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గాడ్ల భూమన్న సుంకు మధుసూదన్ సముద్రాల తిరుపతి కోస్నా మల రెడ్డి ఎన్నో వేణుగోపాల్ రెడ్డి బోరే రమేష్ గడ్డి శంకర్ డోల్ల భూమన్న సాయిని రాజన్న పసి సత్తన్న అల్లే శ్రీనివాస్ మచ్చ సత్తయ్య పాల్గొన్నారు.

## సువర్ణ దుర్గ అమ్మవారి కరపత్ర ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, ఆగస్ట్28, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలోని సువర్ణ



దుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో దరూర్ రామాలయ ఆవరణలో నెలకొల్పబడే నిర్వహించబడే అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున నవమ వార్షికోత్సవ కరపత్రిక ఆవిష్కరణ చేశారు తదుపరి అమ్మవారి విగ్రహం తయారు చేయడం కొరకు అంకురార్పణ చేశారు.అమ్మవారి విగ్రహ తయారు చేసే శిల్పి బొద్దున రాంగోపాల్ మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొని తొమ్మిదోవ సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంలో అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాంగోపాల్, శశాంక్ ,జ్యోతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**



**జగిత్యాల, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు.వర్ష ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఆయన, ప్రజల భద్రత దృష్ట్యా అన్ని అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అనంతారం వద్ద గల వాగు, ధర్మపురి గోదావరి ప్రాంతం, రాయపట్నం బ్రిడ్జి ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా నది ప్రవాహం,నీటి మట్టం, బారికేడ్లు, రక్షణ చర్యలను సమీక్షించారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి విడుదల కొనసాగుతున్నందున గోదావరిలో ప్రవాహం ఉధృతంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు నదులలోకి దిగడం, స్నానాలు చేయడం, ప్రవాహం అంచనా వేయకుండా దాటే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లరాదని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు.అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలానే, జిల్లా పోలీస్, రెవెన్యూ,మున్సిపల్ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు.వర్షాల ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారాన్ని అందించాలని సూచించారు.

# మెట్ పల్లి మాజీ జెడ్పిటిసి కాటిపెల్లి రాధ,శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**కోరుట్ల ఆగస్ట్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కాటిపెల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి, ల కుమారుడు శ్రీకర్ రెడ్డి, బుధవారం వినాయకుని తీసుకొచ్చేందుకు ట్రాక్టర్లో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్ లో పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ రెడ్డి, గల్లంతయ్యారు కెనాల్ లో గల్లంతైన కుమారుడి ఆచూకీ కోసం కన్నీరు మున్నీరు అవుతున్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను వారి స్వగృహం పెద్దాపూర్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, లతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నీటిపారుదల శాఖ అధికారులతో గాలింపు చర్యలు ముమ్మరం చేశామని తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అనుకుంటేనే ప్రజలు బయటకు రావాలని మంత్రి కోరారు. ఈ పరామర్శలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు అంజిరెడ్డి, మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి, మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు, కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఎన్పిడిసియల్ సిఎండి



**జగిత్యాల టౌన్ ,ఆగస్ట్ 28, ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో 2025 ఆగస్ట్ 28 గురువారం రోజన జగిత్యాల జిల్లాలో పర్యటించి వివరాలు తెలుసుకున్నా ఎన్పిడిసియల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అలాగే జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న బారి వర్షాల నేపథ్యంలో ఎన్పిడిసియల్ సిఎండివరుణ్ రెడ్డి పర్యటించారు.జిల్లాలో భారీ వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినటువంటి జగన్నాథపురం,బోర్నపల్లే గ్రామాల్లో విస్తృత పర్యటన చేసి విద్యుత్ పునరుద్ధరణకు ఆదేషించారు.ఈ భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ప్రతి ఉద్యోగి హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఎవరికి ఎటువంటి సెలవులు ఉండవని,ఎటువంటి విద్యుత్ అంతరాయం జరిగిన వెంటనే పరిష్కరించాలని సూచించారు.పర్యటనలో బాగంగా జిల్లా విద్యుత్ భవన్ లో ప్రస్తుతం ఉన్న విద్యుత్ అంతరాయాలు సమస్యలను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనంని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో బారి వర్షాలు కారణంగా ఎటువంటి విద్యుత్ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## లాభాల వాటా 35% చెల్లించాలనీ టీబీజీకేస్ నాయకుల నల్ల బ్యాడ్జీలతో నిరసన

**రామగిరి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :**



సింగరేణి ఉద్యోగులకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలపై 35 శాతం లాభాల వాటా చెల్లించాలని, పెండిం గ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీబీజీకేఎస్ యూనియన్ డిమాండ్ చేసింది. రామగుండం డివిజన్-3 పరిధిలోని గనులు, విభాగాల్లో టీబీజీకేఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, మేనేజర్లు, ఇంజనీర్లకు వినతిపత్రాలు అందజే శారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యా యన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం టీబీజీకేఎస్ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందనీ, పెండింగ్ హక్కుల పరిష్కారానికి దశలవారీగా పోరాటం కొనసాగిస్తామాని తెలిపారు. రేపు జనరల్ మేనేజర్లకు వినతిపత్రాలు అందజేస్తామని, సెప్టెంబర్ 2న కొత్తగూడెంలో ధర్నా నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓసిపి-2లో వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, అడ్ర్యాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో వివి గౌడ్, గొర్రె క్రాంతి కుమార్, పూసాల శేఖర్, సెక్యూరిటీ విభాగంలో ఈసంపల్లి రమేష్, దేవరకొండ తిరుపతి, పొన్నం సదానందం, జిఎం ఆఫీసులో ఎండి షరీఫ్, స్వామి పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మానేరు జలాలకు కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు**

రాజన్న సిరిసిల్లఆగస్టు - 28( ప్రజా జ్యోతి) భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడు తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం బోయినపల్లి లో తెలిపారు.మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27. 5టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసిన చేస్తున్న సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ ఈ కిషోర్, డీఈలు శ్రీనివాస్, అంజయ్య, ఇంచార్జ్ తహసిల్దార్ భూపేష్ ఎంపీడీవో జయశిలా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం


**పర్యవేక్షణ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ఆది శ్రీనివాస్**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గీతే, అధికార యంత్రాంగపై ప్రశంసలు కురిపించిన నాయకులు**



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు - 28 (ప్రజా జ్యోతి)**
గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడాడు వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్, బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. హెలికాప్టర్ల ద్వారా..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే సైనిక హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేట లో వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 28:**
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారుఅనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారుగోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల స్థాయి నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు.

## ఆధార్ సెంటర్ గడువు మూడు వారాలు పెంచాలి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను మూడు వారాలపాటు పెంచాలని ఆధార్ లేని బాధితులు కోరుతున్నారు మూడు రోజులు ఏర్పాటు చేసినప్పటికీ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు తెలవలేదని మరికొంతమంది పట్టణాల్లో ఉంటున్నారు దీంతో వాళ్లు రాలేకపోతున్నామని రోజులు గడువు పొడిగించకపోవడంతో ఆధార్ కార్డు లేని దుస్థితి ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని మరో మూడు వారాలపాటు ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని బాధితులు కోరుతున్నారు

# పల్లెలన్నీ చెరువులాయే..

**- వర్షాలకు నీటామునిగిన పంటలు..**
**- ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు**




**రామడుగు,ఆగస్టు 28, (ప్రజాజ్యోతి)**
ఎడతెరిపి లేకుండా గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రామడుగు మండలంలోని పలు గ్రామాలు చెరువులను తలపి స్తున్నాయి. గురువారం కురిసిన భారీ వర్షానికి రామడుగు మండలంలో భారీ వర్షం కురిసింది.ఇట్టి భారీ వర్షాలతో మండలంలోని గ్రామాలలో ఉన్న చిన్న చిన్న కుంటలు చెరువులలోకి భారీగా వర్షం నీరు చేరడంతో నిండుకుండల నిండిపోయాయి.దీంతో కుంటలు చెరువుల నుండి నీరు మత్తడి దుంకుతున్నాయి.రామడుగు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్కు సమీపంలో ప్రధాన రహదారి వెంట ఉన్న కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో వెంటనే పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై కొట్టుకుపోయిన రోడ్లపై భారీ గేట్లను ఏర్పాటు చేసి రాకపోగలను నిలిపివేశారు.దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.గోపాల్ రావు పేట- కరీంనగర్ ప్రధాన రహదారిపై కిష్టాపూర్ స్టేజి వద్ద రోడ్డుపై నుండి వర్షపు నీరు ప్రవహించడంతో రోడ్డు కోతకు గురైంది.వెదిర శివారులో రైల్వే ట్రాక్ పైకి వర్షం నీరు చేరి పైనుండి ప్రవహించాయి. దీంతో నిజామాబాదు నుండి పెద్దపల్లికి వెళ్లే గూడ్స్ రైలు రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిపోయింది.వెంటనే రామడుగు ఎస్ఐ కె రాజు రైల్వే ట్రాక్ వద్దకు వచ్చి పర్యవేక్షించి రైల్వే అధికారులతో చర్చించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.గుండి గోపాలరావుపేట, తిరుమలాపూర్, శ్రీరాములపల్లి,వెదిర,షా నగర్, వెలిచాలతో పాటు పలు గ్రామాలలో పొలాలలోకి భారీగా వర్షం నీరు చేరడంతో పంట పొలాలు చెరువులను తలపించాయి.దీంతో పలువురు రైతులు పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు తగిన నష్టపరిహారం అందించాలని అధికారులను వేడుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి) ఆగస్టు 28:** గోలివాడ పంప్ హౌస్ హెలిప్యాడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమ కారుడి మృతి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28**




కాలువశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఎన్నో సార్లు అరెస్టై ఎన్నో కేసులను అనుభవించాడు ఈయన జీవితాంతం తెలంగాణ ఉద్యమానికి ధారపోశాడు ఈయన కుటుంబాన్ని ఆదుకోవాలని పరువు కోరుతున్నారు

## ఓటరు జాబితాను ప్రదర్శించిన అధికారులు



కాల్వ శ్రీరాంపూర్ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్తో పాటు 24 గ్రామపంచాయతీలో ఓటర్ జాబితాను గురువారం రోజున ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లం పూర్ణచంద్రావు ఎంపిఓ మహమ్మద్ హరి సూపరెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ విడుదల చేయాలని వినాయకునికి వినతి పత్రం



**కోనరావుపేట: ఆగస్టు.28(ప్రజాజ్యోతి)** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోనారావుపేటలో ఏబీవీపీ స్టేట్ లీడర్ పూజ్యం కార్తీక్ నాయకులతో కలిసి డిమాండ్ చేస్తూ వినాయకునికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులకు కాలేజీల్లో తమ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, కొలనూరు ప్రైమరీ స్కూల్లో కిచెన్ రూమ్ లేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు పెట్టే అన్నంలో పురుగులు వస్తున్నాయని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేయకపోతే మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కార్తీక్, నాయకులు తదితరులు ఉన్నారు.

## కోనరావుపేట మండలంలో వినాయక చవితి వేడుకలు



**కోనరావుపేట: ఆగస్టు.28(ప్రజా జ్యోతి)**
వినాయక చవితి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు వాడ వాడలా విద్యుత్ దీపాల అలంకరణలో మండపాలను ఏర్పాటు చేసి వివిధ రూపాల్లో వినాయక ప్రతిమలతో ప్రతి మండపాల లో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు

## మండలంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం స్టీల్ బ్యాంకుల పంపిణీ

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో విశిష్ట కార్యక్రమం**




**భీమదేవరపల్లి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :**
ప్లాస్టిక్ రహిత సమాజం సృష్టి లక్ష్యంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ దిశగా తన తండ్రి స్మారకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం మంజుల నేతృత్వంలో భీమదేవరపల్లి మండలంలోని సుమారు 30 గ్రామ సంఘాలకు స్టీల్ బ్యాంకుల పంపిణీ జరిగింది. ఈ స్టీల్ బ్యాంకుల పంపిణీ గ్రామాలలో పొదుపు అలవాటు పెంపొందుతూ, పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు పెద్ది వెంకటనారాయణ, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలు, ఏపిఎం వేణు, సీసీలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ సుస్థిరతకు దోహదం చేసే చర్యలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## ఓటర్ జాబితా ప్రకటించిన మండల అధికారి

**కొనరావుపేట: ఆగస్టు.28(ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాను ప్రకటిస్తున్నట్లు కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు మండలంలోని గ్రామపం చాయతీ కార్యాల యలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ప్రకటించామని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లో ఫోటో ఓటర్ జాబితా ప్రకటించామని అన్నారు